# పనిచేసే వారినే ఆదరించాలి



కొల్లాపూర్ 12వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బీరం మాతృమూర్తి బీరం బిచ్చమ్మ



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 4: కొల్లాపూర్ మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి రెండోసారి ఎమ్మెల్యే గా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాతృమూర్తి బీరం బిచ్చమ్మ పట్టణంలో 12వవార్డులో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు.గతంలో ఏమేరకు పట్టణం అభివృద్ధి జరిగింది. బీరం హయాంలో ఏమేరకు అభివృద్ధి జరిగిందో మీ కళ్ల ముందే కనిపిస్తుందని ఆమె గుర్తు చేశారు. పనిచేసే నాయకుడేవ్వరో.. పనిచేయని నాయకుడెవ్వరో మీరే గుర్తించి ఆదరించాలని ఆమె సూచించారు.పట్టణంలో 4వవార్డులో ఎంతో అద్భుతంగా పార్కును తీర్చిద్దిన ఘనత హర్షవర్ధన్‌రెడ్డేకి దక్కిందని ఆమె వివరించి చెప్పారు.మీలో కుటుంబసభ్యుడిగా,ఉంటూ అందరిలో మమేకమై ఉండే హర్షను కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బీరం బిచ్చమ్మ ఓటర్లను కోరారు.ప్రచారంలో ఆవార్డుసభ్యురాలు హైమావతిఎల్లాగౌడ్,మాజీ ఎంపీటీసీ మదగం బాలస్వామియాదవ్,బీఆర్ఎస్ నాయకులు మూర్తి,తిరుపతినాయక్,కురుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు

కోడేరు, నవంబర్ 4 ; మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరందుకుంది. శనివారం ఉయం ఆంజనేయస్వామి ఆలయంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి రెండో సారి కారుగుర్తుపై భారీ మెజార్టీతో గెలువాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్‌రెడ్డి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై భారీ మెజర్టీతో హర్షవర్ధన్‌రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, రైతు మంధు, రైతుబీమా, పలు సంక్షేమ పథకాలు దేశంలోనే అమలు చేస్తున్నది సీఎం కేసీఆర్ ఘనతన్నారు. అదేవిధంగా గ్రామంలోని పలు వీధులు పర్యటించి ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పనులపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి కల్వకోలు వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు కొమ్ముదానయ్య, సాయిబాబు, లక్ష్మికాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి

కోడేరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకటస్వామితో పాటు 10 మంది పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి కండువా కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీలో ఇముడలేక బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు నాయకులు వెంకటస్వామి తెలిపారు.

## ఎమ్మెల్యే బీరంను గెలిపించుకుందాం..



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రంగినేని అభిలాశ్‌రావు

పెంట్లవెల్లి, నవంబర్ 4: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును మరోమారు ఇంటికి తరుముదామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. 19ఏండ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావు తన అభివృద్ధి తప్ప, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అతి తక్కువ కాలంలో సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది నిధులతో పెంట్లవెల్లి మండలాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గాని మరింత అభివృద్ధి చేసుకొనేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలిపించుకుందామన్నారు. అందుకు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్,రాంభూపాల్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు మతీన్,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వేంకటేశ్వర్లు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు,మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రమణయాదవ్,కొల్లాపూర్ మర్కెట్ కమిటీ డైరెక్టర్లు,రామకృష్ణ,రఫీ,మండల కోఆప్షన్ సభ్యులు అభ్దూల్ హూస్సేన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేషేంద్రప్రసాద్,సుమన్‌గౌడ్,మూబీన్,బత్తినిరాజు,వెంకటస్వామి ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కల్వకోల్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 4: మండల పరిధిలోని కల్వకోలులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాసులు ఎంపీటీసీ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం కార్యకర్తల సంక్షేమ కొరకు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో భాగంగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించుకునేందుకు కార్యాలయాన్ని ప్రారంభించినామన్నారు. రెండోసారి ఎమ్మెల్యే బీరం గెలిచేందుకు కల్వకోల్ నుంచి భారీ మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కొండ శ్రీనివాసులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాము యాదవ్, గిరిప్రసాద్ ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

కోడేరు, నవంబర్ 4: మండలంలోని సింగాయిపల్లికి చెందిన ఉపాధ్యాయుడు అకాల మరణంతో పీఆర్‌యూ తెలంగాణ రాష్ట్రకమిటీ ఆదేశాల మేరకు ఆ సంఘం సహాయ నిధి నుంచి జిల్లా కమిటీ రూ.లక్ష చెక్కును మృతుడి కుటుంబానికి శనివారం అందజేశారు. సింగాయిపల్లికి చెందిన భీంరెడ్డి అనే పాధ్యాయుడు లింగాలలో విధులు నిర్వహిస్తున్నాడు. 11 రోజుల కిందట గుండె పోటుతో మృతి చెందాడు. మృతుడు పీఆర్‌టీయూ క్రియాశీలక సభ్యుడిగా ఉండడంతో రాష్ట్ర కమిటీ కుటుంబానికి రూ. లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాంచందర్‌రావు, నాయకులు సత్యనారాయణరెడ్డి, బిచ్చానాయక్, లాల్‌సింగ్, పురుషోత్తం, అంజిలాల్, నారాయణ, శ్రీనివాసులు, తహర్‌పాషా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీరం గెలుపే లక్ష్యం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గణేశ్‌రావు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 4: ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కొరకు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గణేశ్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలని వాటిని కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు పెద్దకొత్తపల్లి మండలంలో అభివృద్ధి పనులను చేపట్టకుండా కాలయాపన చేశారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే బీరం సహకారంతో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు బాచారం హై లెవెల్ కెనాల్ పనులను మంజూరు చేయించారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజా గౌడ్ రైతుసమితి మండల అధ్యక్షుడు నాగరాజు మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ మండల నాయకులు ఎదిరేపల్లి కాశన్న వెంకటయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# రెండో రోజు ముగ్గరి నామినేషన్లు

కొల్లాపూర్, నవంబర్ 4: కొల్లాపూర్ అసెంబ్లీ స్థానానికి రెండో రోజు శనివారం ముగ్గురు అభ్యర్థులు,నాలుగు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నుంచి బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేరు మీద రెండు సెట్లు నామినేషన్ పత్రాలను ప్రతిపాదకులు కొల్లాపూర్ మండలం సింగవట్నం గ్రామానికి చెందిన సి,రాఘవేదంర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్‌దీపక్‌కు అందజేశారు. అలాగే అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ పార్టీ తరుపున గౌంతి విక్రం నామినేషన్ పత్రం పై సంతకాలు చేసిన పది మంది ప్రతిపాదకులు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సదరు అభ్యర్థి సొంత గ్రామం ఇమాంగుడా,ఎల్లారెడ్డి,అమీర్‌పేట. హైదరాబాద్ చిరునామా పై నామినేషన్ దాఖలు చేశారు.అలాగే కొల్లాపూర్ మండలం సింగవట్నం గ్రామానికి చెందిన ఆదిరాల యాదన్నగౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పది మంది ప్రతిపాదకుల సంతకాలతో కూడిన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్‌దీపక్ కు అందజేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి కాలేజీ స్టాఫ్

- కేడర్ లేక కాలేజీ సిబ్బందిని రంగంలోకి దింపిన అభ్యర్థి
- కల్వకుర్తిలో వింత పరిస్థితి
- ముక్కున వేలేసుకుంటున్న జనం



ప్రచారం చేస్తున్న ప్రముఖ విద్యా సంస్థలో పని చేస్తున్న అధ్యాపకులు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : ఆయనో విద్యావేత్త. ప్రజాప్రతినిధి కూడా.. ఇంకా చెప్పాలంటే పారాష్యూట్ లీడర్. ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. రాత్రికి రాత్రి ఎమ్మెల్యే అయిపోవా లి అన్నట్లుగా ఆయన వ్యవహారముంటుంది. ఈ తొందరపాటుతోనే పార్టీ మారారు. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ బీ ఫారం సంపాదించారు. కానీ ఆయనకంటూ కేడర్ లేదు. లీడర్లు ఆయన వెంటరావడం లేదు. ఇంకేం కాలేజీ సిబ్బందిని ఆయన ప్రచారానికి పురమాయిచారు. తమ ఇంజినీరింగ్ కాలేజీ స్టాఫ్‌కు కాంగ్రెస్ కండువాలు వేసి ప్రచారంలోకి దింపారు. ఇంతకీ ఆయనెవరనుకుంటున్నారా..! ఆయనే కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి. ఇంతకాలం బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా కొనసాగిన ఆయన రాత్రికి రాత్రే కాంగ్రెస్‌లో చేరి పార్టీ టికెట్‌ను దక్కించుకున్నారు. వాస్తవానికి ఈ టికెట్‌ను నారాయణరెడ్డితో పాటు మరికొంత మంది నేతలు ఆశించారు. టికెట్‌ను నారాయణరెడ్డి ఎగరేసుకుపోవడంతో వారి కేడర్ ప్రచారానికి మోహం చాటేస్తున్నారు. ప్రచారానికి పార్టీ కేడర్ ముందుకురాకపోవడం, పరువుపోయే అవకాశముండటంతో హయత్‌నగర్‌లోని తమ ఇంజినీరింగ్ కాలేజీ లెక్చరర్లు, స్టాఫ్‌తో ప్రచారం చేయిస్తున్నారు. తమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నవారిని ప్రచారానికి వాడేస్తున్నారు. ఏకంగా పాఠాలు బంద్ పెట్టించి కల్వకుర్తిలో ఎన్నిక ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. ఆయన పోరుపడలేక అధ్యాపకులు కాంగ్రెస్ కండువాలు ధరించి ఆ పార్టీకి ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం. కానీ జీతాలిస్తున్నామన్న కారణంతో లెక్చరర్లను స్వకార్యానికి వాడుకుంటున్నారని అధ్యాపక సంఘాలు మండిపడుతున్నాయి. జేఎన్టీయూ అధికారుల దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కల్వకుర్తిలో గల ఈ వింత పరిస్థితిని చూసి, జనం ముక్కునవేలేసుకుంటున్నారట.